ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 30.11.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో 357 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఒకటిన్నర లక్షల మెట్రిక్ టన్నులకు పైగా తేనె ఉత్పతులతో భారత్ చారిత్రాత్మక రికార్డును నెలకొల్పిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ లో అన్నారు.

2. హైదరాబాద్ లో ప్రారంభించిన ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ MRO, స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ భారతదేశ విమానయాన , అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలకు కొత్త ఉత్సాహాన్నిచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

3. తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్ ను ఖరారు చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సాయంత్రం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తారు. సమావేశం అనంతరం గ్లోబల్ సమిట్ లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు.

4. గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసింది.

MKB PADDY AND HONEY

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రికార్డు

దేశం వ్యవసాయ రంగంలో 357 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో చారిత్రాత్మక రికార్డును నెలకొల్పిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 128వ సంచిక ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రత్యక్ష ప్రసారం అయ్యింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రజలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. 10 సంవత్సరాల కిందటితో పోలిస్తేభారతదేశ ఆహార ధాన్యాల ఉత్పత్తి 100 మిలియన్ టన్నులు పెరిగిందన్నారు.

బైట్ - MKB PADDY

తేనె ఉత్పత్తిలో దేశం కూడా కొత్త రికార్డులు సృష్టిస్తోందని , 11 సంవత్సరాల కిందట 76 వేల మెట్రిక్ టన్నులు ఉన్న తేనె ఉత్పత్తి.. ఇప్పుడు ఒకటిన్నర లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉత్పత్తి పెరిగిందని ప్రధానమంత్రి అన్నారు. తేనె ఎగుమతులు కూడా మూడు రెట్లు పెరిగాయని , హనీ మిషన్ కార్యక్రమం కిందఖాదీ గ్రామోద్యోగ్ సంస్థ 2లక్షల 25వేలకు పైగా తేనెటీగల పెట్టెలను

ప్రజలకు పంపిణీ చేసిందన్నారు. ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్లో మాత్రమే దొరికే రాంబన్ సులాయి తేనెకు జీఐ ట్యాగ్ లభించడాన్ని నరేంద్రమోదీ ప్రస్తావించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల్లో   జరుగుతున్న పలు   తేనె ఉత్పత్తుల గురించి కూడా ప్రధాని చెప్పారు.

బైట్ - MKB HONEY

---

MKB HYD LEAP SKY ROUTE

హైదరాబాద్ లో ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్       MRO- మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్-సౌకర్యాన్ని కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభించిన విషయాన్ని ఆకాశవాణిలో ప్రసారమైన తన మన్ కీబాత్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తావించారు. దేశం విమాన నిర్వహణ          ,    మరమ్మత్తు, పునఃపరిశీలన రంగంలో ఈ ప్రధాన అడుగు వేసిందన్నారు. అలాగే , గతవారమే హైదరాబాద్ లో ప్రారంభించిన స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ భారతదేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థకు కొత్త ఉత్సాహాన్నిచ్చిందన్నారు.

బైట్ - MKB HYD LEAP SKY ROUTE

---

MKB YOUTH

ఇస్రో డ్రోన్ల పోటీలో వైఫల్యాన్ని అధిగమించిన యువకుల స్ఫూర్తి కొద్ది రోజుల క్రితం తన ద్రుష్టిని ఆకర్షించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 128వ సంచికలో ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ఆయన మాట్లాడుతూ..   అంగారక గ్రహ వాతావరణంలో డ్రోన్ లను ఎగురవేయడానికి ప్రయత్నించిన పుణె యువకుల బ్రుందాన్ని అభినందించారు. చాలాసార్లు తమ డ్రోన్లు విఫలమైనా పట్టుదలతో ప్రయత్నించడంతో చివరకు అంగారక గ్రహ వాతావరణంలో డ్రోన్ ఎగరగలిగిందన్నారు.

బైట్ - MKB YOUTH

ఆ వీడియో చూస్తున్నప్పుడు చంద్రయాన్ 2 సంబంధం తెగిపోయిన సందర్భం తనకు గుర్తొచ్చిందని, శాస్త్రవేత్తలు కూడా పట్టుదలతో చంద్రయాన్ 3 విజయగాథ రాయడంతో విజయవంతంగా ల్యాండయ్యిందని నరేంద్రమోదీ తెలిపారు. మన యువత అంకితభావం, మన శాస్త్రవేత్తల నిబద్ధత గొప్పదని , యువతరం చూపే ఈ అంకితభావం వికసిత భారతదేశానికి గొప్ప బలం అని ప్రధాని ప్రశంసించారు.

.................................................................................................

.............................................................

MKB VOCAL FOR LOCAL

అందరూ 'వోకల్ ఫర్ లోకల్' అనే మంత్రాన్ని పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. జీ 20 శిఖరాగ్ర సమావేశంలో పలు దేశాల అధినేతలకు తాను అందజేసిన బహుమతుల గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. జపాన్ ప్రధానమంత్రికి కరీంనగర్ సిల్వర్ క్రాఫ్ట్ నైపుణ్యాన్ని ఆవిష్కరించే వెండి బుద్ధ ప్రతిరూపాన్ని బహూకరించినట్లు చెప్పారు. అలాగే, ఇటలీ ప్రధానమంత్రికి కూడా కరీంనగర్ సంప్రదాయిక లోహ శిల్పకళా నైపుణ్యాన్ని తెలియజేసే పూల ఆకృతులతో కూడిన వెండి అద్దం బహుమతిగా ఇచ్చానని ప్రధానమంత్రి చెప్పారు.

బైట్ - MKB VOCAL FOR LOCAL

.................................................................................................

............................................................

MKB WINTER TOURISM

దేశంలో శీతాకాల పర్యాటకానికి అన్ని అవకాశాలు ఉన్నాయని , ఈ సీజన్ లో యాత్రను ప్లాన్ చేసుకునేవాళ్లు.. ఖచ్చితంగా హిమాలయ లోయలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. ఈరోజు ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్ 128వ సంచికలో ప్రధాని మాట్లాడుతూ.. ఔలి, మన్ స్యారీ, చోప్టా, డెయారా వంటి ప్రదేశాలు శీతాకాలంలో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు. ఉత్తరాఖండ్ లో జరిగే శీతాకాల క్రీడలను గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు.

బైట్ - MKB WINTER TOURISM

'వెడ్ ఇన్ ఇండియా- భారతదేశంలో వివాహం ' ప్రచారాన్ని మోదీ ప్రస్తావిస్తూ.. పలు ప్రాంతాలు డెస్టినేషన్ వెడ్డింగ్స్ కు ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు.

..............................................................................................

........................................................

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటల కు పునఃప్రసారమవుతుంది

**DESK**

.........................................................................................................................

..................................................................

సమీక్ష

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌ను ఖరారు చేయడంతోపాటు రెండు రోజుల సదస్సులో చర్చించాల్సిన అంశాలు , పాల్గొనే ప్రముఖులు తదితర అన్ని విషయాలపై చర్చించడానికి దీన్ని ఏర్పాటు చేశారు. సచివాలయంలో జరిగే సమావేశంలో మంత్రులు, సీనియర్ అధికారులు , డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములుగా ఉన్న ఐఎస్‌బీ ప్రొఫెసర్లు పాల్గొంటారు. సమావేశం అనంతరం గ్లోబల్ సమిట్ లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు.

జీఎస్

చీరలు

గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసింది. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నెల 25వ తేదీ సాయంత్రం వరకు గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 44 లక్షల చీరలను పంపిణీ చేశారు. అదే రోజు పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో చీరల పంపిణీ ఆపి వేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

జీఎస్

RUN

సంగారెడ్డి జిల్లాలోని హైదరాబాద్ ఐఐటీలో హాఫ్ మారథాన్ ను ఈరోజు ఉదయం వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్స్ గేమ్స్‌లో కాంస్య పతక విజేత బానోత్ పావని , ఐఐటీ డైరెక్టర్ బి ఎస్ మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. మారథాన్ రేసులో 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు , 21.1 కిలోమీటర్ల మారథాన్ రేస్ ను నిర్వహించినట్లు ఐఐటీ డైరెక్టర్ తెలిపారు.

SANGAREDDY

సీట్లు

రాష్ట్రంలోని పలు ప్రైవేటు పీజీ వైద్య కళాశాలల్లో 175 బ్రాడ్ స్పెషాలిటీ సీట్లను జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) పెంచింది. ఇటీవల దేశవ్యాప్తంగా పెంచిన పీజీ సీట్ల సంఖ్యతో సీట్ మ్యాట్రిక్స్‌ను ఎన్ఎంసీ విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కళాశాలల్లో పలు విభాగాల సీట్లను పెంచింది. ఈసారి మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో 273 వరకు పీజీ సీట్లు పెరిగాయి.

జీఎస్